బాలాంత్రపు వెంకటరమణ

# సుబ్బారావు సిల్కురుమాలు





"హల్లో! మై డియర్ సుబ్రావ్!"

పరధ్యాన ంగా కూనిరాగం తీసుకుంటున్న సుబ్బారావు ఈ లోకాని కొచ్చాడు.

"ఎవరు నాయనా ఆ అమ్మాయి?"

"గురూ!"

"ఇందులో ఆశ్చర్యపడ్డాని కేం(వుందోయ్? నేనొచ్చి అయిదు నిముషా లయింది. నా రాకని నువ్వు గమనించలేదు. నీ చూపు, వాలకం చూస్తే నువ్వు ప్రేమలో పడ్డావని తెలి"సపోతోంది. ఊఁ...కమాన్...ఎవ రా అదృష్టవంతురాలు?"

"తెలియదు."

"ఎక్కడ ఉంటుంది?"

"తెలియదు."

"ఏం చేస్తూంటుంది?"

"తెలియదు."

"ఆమెను కన్న ధన్యజీవులు?"

"తెలియదు."

"ఓహో... చూపుల ప్రేమన్న మాట!"

"కాదు. నే నసలా అమ్మాయినే చూడలేదు!"

"ఐ "సి...అయితే ఊహాసుందరి..."

"కాదు."

గురువు కనుబొమలు కొన్ని లిప్తలపాటు ముడుచుకున్నాయి.

"ఓకే. ఆ జేబురుమాలు ఇలా తే!"

"గురూ! నువ్వు నిజంగా గ్రేట్!"

గురువు చిరునవ్వు నవ్వాడు. "ఇందులో గ్రేట్‌నెస్ ఏముందోయ్? వ్యక్తిని చూడకుండానే ప్రేమించావంటే, ఆమె వస్తువేదన్నా నీకు దొరికి ఉండాలి. అంతటి సన్నిహితమయిన అనుభూతిని జేబురుమాలు ఒక్కటే కలిగిస్తుంది. పైగా 'సర్‌వర్ టోపీలాల్, హాథ్‌మే రేషమ్‌కీ రుమాలు' పాడుకుంటున్నావు!"

సుబ్బారావు అందించిన జేబురుమాల్ని క్షుణ్ణంగా పరిశీలించాడు. సిల్కు రుమాలు లేత గులాబి రంగులో ఉంది. అందమయిన డిజైన్లు దానిమీద ఎంబ్రాయిడరీ చేయబడి ఉన్నాయి. 'ఎ. ఎల్' అక్షరాలు ఒక చివర కుట్టి ఉన్నాయి.

"ఇది నీ కీ ఉదయం బస్సులో దొరికింది."

"గురూ!"

"ఎలిమెంటరీ మై డియర్ సుబ్రావ్."

"ఎలిమెంటరీయా నా బొందా! నాకేం అర్థం కాలేదు."

"చెబితే నువ్వే ఒప్పుకుంటావు."

"చెప్పు."

వేళ్ళు లెక్కపెడుతూ చెప్పాడు: "ఒకటి. ఇలాటి జేబురుమాలు ఇంకెవరికైనా దొరికితే అది నీకు ఇవ్వరు. కాబట్టి నీకే దొరికింది. రెండు- నీ స్కూటర్ నిన్న సర్వీసింగ్‌కి ఇచ్చావు. బయట అది లేదు- అంటే ఇంకా గారేజిలోనే ఉందన్న మాట. మూడు- ఈవేళ ఆటోల స్ట్రైక్. ఇటువైపునుంచి వెళ్ళే నీ కొలీగ్స్ ఎవరూ లేరని నాకు తెలును. కాబట్టి బస్సులోనే వెళ్ళావు. నాలుగు- దారిలో ఎక్కడయినా పడి ఉంటే దుమ్ముతో ఇంకా ఎక్కువ మాసి ఉండేది. కన్‌క్లూషన్: ఈ రుమాలు నీకు బస్సులోనే దొరికింది."

"సాయంత్రం వచ్చేటప్పుడు దొరికి ఉండవచ్చు కదా?"

"పొద్దున్న ఆఫీసుకి వెళ్ళేటప్పుడు బస్సులో వెళ్ళినా, వచ్చేటప్పుడు నడిచిరావడానికి నువ్వు ఇష్టపడతావని నాకు తెలును. నడిచే వచ్చావని దుమ్ము కొట్టుకున్న నీ బూట్లు, చంకల చుట్టూ చెమట చారికలు చెబుతున్నాయి."

"అద్భుతం! గురూ, నువ్వు నిజంగా అభినవ షెర్‌లాక్ హెూమ్స్‌వి!"

"టట్...టట్..." అని పైకి అన్నాడు కానీ, ఆ మెచ్చుకోలుకి ఆనందించాడని వెలుగుతున్న అతని మొహమే చెబుతోంది.

** ** **

ఆ తరువాత వరసగా వారం రోజుల పాటు ఎనిమిదవ నంబరు బస్సు ప్రయాణీకులు జాగ్రత్తగా గమనించి ఉంటే, ఒక యువకుడి వింత ప్రవర్తనని నోటీసు చేసి ఉండేవారు. అతను అమ్మాయిలు చూసేలాగ ఒక సిల్కు రుమాల్ని విలాసంగా ఊపేవాడు. అతని కళ్ళు వాళ్ళ ముఖాల్ని ఆత్రంగా పరిశీలించేవి. ఒకరిద్దరు కన్యలు ఆ రుమాలుకేసి ఆశగా చూడగా, "ఇది మీదా" అని అతను అడగడం, "కాద"ని వాళ్ళు తల తిప్పడం జరిగింది. 'మీ రుమాలా' అని చెల్లపిళ్ళ వారిని అడిగినట్లు అడిగితే గూబ కదులుతుంది మరి. ఒక గడుసుపిల్ల మాత్రం "మీరిస్తే అది నాదే అవుతుంది" అంది. అలా వారం రోజులు గడిచినా ఎవరూ ఆ రుమాలు మీద యాజమాన్యాన్ని ప్రకటించలేదు.

** ** **

"ఏం వాయ్, వెంకటేశం లాగ ముఖం వేళ్ళేశావు? నీ ప్రయత్నం ఏమీ ఫలించలేదా?"

"లేదు గురూ! వేరే మార్గమేదన్నా ఉపదేశించు."

"ఉంది కాని...కొంచెం చిక్కు..."

"ఫరవాలేదు. ఎన్ని చిక్కులయినా భరిస్తాను. చెప్పు."

" 'ఫలానా తారీకున, ఫలానా బస్సులో ఒక సిల్కు రుమాలు దొరికింది. పోగొట్టుకున్న వారు ఈ క్రింది చిరునామాని సంప్రదించగలరు' అని ఒక ప్రకటన అన్ని దినపత్రికల్లోనూ ఇయ్యి. పూర్తి వివరాలు మాత్రం ఇవ్వకు సుమా!"

"ఏమీ?"

"దాని రంగూ, డిజైనూ మనమే చెప్పేస్తే, అది వాళ్ళదే నని మన కెలా తెలుస్తుంది? ఈ కాలం అమ్మాయిలు చాలా చిలిపివాళ్ళు. నా అనుమానం నిజం అయితే నీకు చాలా ఉత్తరాలొస్తాయి. తయారుగా ఉండు."

పేపర్‌లో ఎడ్వర్‌టైజ్‌మెంట్ పడిన మర్నాడు...

"గురూ, వచ్చింది ఉత్తరం. ఇప్పుడే వెళుతున్నాను," గురువుకి ఉత్తరం అందించాడు. 'మీ ప్రకటనకి మా కృతజ్ఞతలు. స్వయంగా రాలేని పరిస్థితి ఉన్నందువల్ల నా చిరునామాకి దయచేసి నా రుమాల్ని పంపించండి—ప్రతిమ'—గర్ల్స్ హాస్టలు చిరునామా ఉంది.

"ఎందుకోయ్ అంత ఆత్రం? రేపెలాగా ఆదివారం కదా. ఇప్పుడు నువ్వెళ్ళినా ఆ అమ్మాయి హాస్టల్లో ఉండద్దూ?"

ఆదివారంనాడు నీట్‌గా తయారవుతున్న సుబ్బారావుని చూసి నవ్వుకున్నాడు గురువు.

"వెళ్ళొస్తాను గురూ- విష్ మి గుడ్‌లక్."

"నాయనా! వెళుతున్నది గర్ల్స్ హాస్టల్‌కి. ఎందుకయినా మంచిది ఒకళ్ళిద్దరు వస్తాదుల్ని సాయం తీసుకెళ్ళు."

"చాల్లే గురూ నీ వేళాకోళం."

ఒక గంట సేపటి తరువాత తిరిగి వచ్చి నిస్సత్తువగా కుర్చీలో వాలిపోయాడు.

"గురూ! అది గర్ల్స్ హాస్టలా? వాళ్ళు లంఖిణీలు, శూర్పణఖలూను. అయ్యబాబోయ్. జన్మలో మళ్ళీ ఆ వీధికి...కాదు...ఆ పేటకే వెళ్ళను."

"ఏం జరిగిందోయ్? నీ ప్రతిమేమంది?" నవ్వుతూ అడిగాడు.

"ప్రతిమా లేదు, గితిమా లేదు. ఎవరో గజలక్ష్మట. మారు పేరుతో ఉత్తరం రాసిందట. రుమాలు మీదేననడానికి నా కేమిటి రుజావు? ఎక్కడ కొన్నారు? దానిమీద మీ గుర్తు లేమన్నా ఉన్నాయా? అని నువ్వు చెప్పినట్టే అడిగాను. దేనికీ సరియైన సమాధానం ఇవ్వలేదు. నేను రుమాలివ్వలేదని గజలక్ష్మీ, ఆమె వానరమూకా నా మీద దాడి చేశారు. అస్సలు వార్నింగ్ ఇవ్వలేదు గురూ. నా జుట్టు పీకేశారు. నా కూలింగ్ గ్లాసెస్ పగలగొట్టేశారు. నా జేబులన్నీ తడిమేశారు. చివరికి కోపం వచ్చి నా కర్చీఫ్ లాగేసుకున్నారు. అసలు రుమాలు తీసుకెళ్ళకపోవడం చాలా మంచిదయింది. అబ్బా...అమ్మా..."

"రోజులు మారిపోయాయోయ్. ఆడది అబల అనుకునే కాలమా ఇది? నీ అదృష్టం బావుండి అక్కడ కుంగ్‌ఫూ, కరాటే లాటివి వచ్చిన వీరకన్య ఎవరూ లేదు. బతికిపోయేవ్. వెళ్ళి వేడి వేడి నీళ్ళతో స్నానం చేసి రా."

** ** **

ఆ మర్నాడు సుబ్బారావుకి పోస్టులో నలభైఐ

మల మల మాడే పొట్టకు
పట్టెడు మెతుకులు వద్దా?
గజగజ లాడే. ఒంటికి
గాడా పంచెయు కరువా
వానకు తడిసే నెత్తికి
జానెడు కొంపయు గొప్పా!

దయారహిత భావంతో
దాన్ని కూడ ధనవంతులు
కాదని ఏదో చేస్తే
కష్టాలకు గురి యౌదురు

పేదవారి కడుపుల్లో
పెను మంటలు రేగుతాయి
కుక్షిలోని ఆ మంటలు
గుండెపైకి సోకుతాయి
కమిలి కమిలి ఆ గుండెలు
కఠిన శిలలె అవుతాయి
ఆ బండలు కాగి కాగి
అగ్నిపర్వతాల వోలె
తప్పక ఒక నాటికి
ముప్పుకూర్చి తీరుతాయి
ఆవేశ జ్వాలలతో
ఆగ్రహాల లావాలతో
బ్రద్దలగుట నిజం నిజం
ప్రజ్ఞతోడ వారించుట
ప్రజ కంతకు శుభం శుభం.!




-కనమలూరు
వెంకటశివయ్య

క్క ఉత్తరాలు, ఆ మరునటి రోజు ముప్పై రెండు ఉత్తరాలు వచ్చాయి. అందరూ ఆ రూమలు మాదే నన్నారు. ఇంకొంతమంది సుబ్బారావు ఆఫీసుకి ఫోన్ చేశారు. అందులో కొంతమంది మగవాళ్ళూ ఉన్నారు.

అలా ఫోన్ చేసినవాళ్ళలో ఏ ఒక్కరూ సరియైన రుజువులు చూపించలేకపోయారు రుమాలు వాళ్ళదే ననడానికి. దానిమీద డిజైన్ ఏమిటో ఒక్కళ్ళూ గీసి చూపించలేకపోయారు. ఏ పుట్టలో ఏ పాముందోనని వచ్చిన డబ్బై మూడు ఉత్తరాల వేడ్రసలకీ వెళ్ళడం మొదలుపెట్టాడు పట్టువదలని సుబ్బారావు.

ప్రియ పాఠకులారా! మీ కెప్పుడయినా ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్, దాని జంటనగరమయిన సికింద్రాబాద్‌లలో ఇంటి నంబర్లు పుచ్చుకొని ఇల్లు వెతికే భాగ్యం కలిగిందా? గడ్డిమేటులో పడిపోయిన సూదిని వెతికి పట్టుకోవడం సులభమేమో కానీ, జంట నగరాల్లో నంబరు ప్రకారం, అడ్రసు ప్రకారం ఇల్లు కనుక్కోవడం అసాధ్యమైన పని. అది బ్రహ్మతరం కూడా కాదు. ఉదాహరణకి చీమలగూడానో, నల్లగూడానో తీసుకుందాం. ఇంటి నంబర్ 34-29-4118/2/8/56 పక్కన 34-29 (ఇక్కడి దాకా బాగానే ఉంది)- 123/3/6/1 ఇల్లు ఉంటుంది! అది ఏ సంఖ్యాశాస్త్రాన్ననుసరించి వేసిన నంబరింగో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఆ వీధిలో ఉన్నవాళ్ళని "అయ్యా ఈ నంబరు కల ఇల్లెక్కడ?" అని అడిగితే, ఆ చివరికి పంపుతారు. ఆ చివర్న డిగితే "అరే, ఓ లంబర్‌తో ఉధర్ హై, ఇధర్ కైకు ఆయే?" (అరే, ఆ నంబర్ అక్కడ ఉంది, ఇక్కడి కెందుకొచ్చావు?) అని పెద్ద తెలిసినట్టు. మళ్ళీ ఈ చివరికి పంపిస్తారు. రోడ్డుమీద ఆ చివరి నుంచి ఈ చివరికీ, ఈ చివరి నుంచి ఆ చివరికీ ఫుట్‌బాల్ ఆడించినట్టు తిప్పుతారు.

ఆ రూట్‌లో పని చేసిన పోస్ట్‌మాన్ కూడా సరిగ్గా బట్వాడా చేయగలుగుతాడని నమ్మకం లేదు. జంట నగరాల్లో అలా అడ్రసు చేత పుచ్చుకొని ఇల్లు కనుక్కొనే శిక్ష ఎవరికైనా పడితే, ప్రపంచంలోని ప్రజలందరూ చూపించగలిగే జాలి, సానుభూతి కూడా తక్కువే ఔతాయి.

గుడ్డిలో మెల్ల లాగ, సుబ్బారావుకి వచ్చిన డబ్బై మూడు ఉత్తరాల్లో, పదిహేడు యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ నుంచి, 15 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నుంచి వచ్చాయి. మిగతా నలభై ఒక్క అడ్రసులు మాత్రమే అతను వెతకవలసి వచ్చింది. ఈ డిస్కవరీ ఆఫ్ ట్విన్ సిటీస్‌లో సుబ్బారావుకి రకరకాల కొత్త అనుభవాలు ఎదురయ్యాయి. 'కుక్కలున్నాయి—జాగ్రత్త' బోర్డులు చూడకుండా ఇళ్ళలోకి వెళ్ళినప్పుడు అతి ప్రమాదానికి లోనయ్యాడు. కొంతమంది అమ్మాయిలు, ఇదో కొత్తరకం పెళ్ళిచూపులనుకొని తెగ సిగ్గు పడిపోయారు. కొన్ని ఇళ్ళలో మగవాళ్ళు ఇతణ్ణి అనుమానంగా చూశారు. కొంతమందయితే తన్నడాని కొచ్చారు. కొంతమంది ఆడపిల్లల తండ్రులు "అబ్బాయ్, మీ నాన్నగారెవరు? మీ ఆస్తిపాస్తులేమిటి?" అని ఆరాలు తీశారు. కొంతమంది ప్రౌఢలు కన్ను గీటారు. ఈ గండాలన్నిటినీ తట్టుకొని, తన శోధన కొనసాగించాడు సుబ్బారావు. సెలవు లన్నీ అయిపోతున్నాయి కానీ, తన ప్రేమ సామ్రాజ్ఞిని కలుసుకోలేకపోయాడు.

## ప్రణయోపనిషత్తు

నిశ్చలమైన
నా మనోకాసారం లోకి
నీ నవ్వు పువ్వు రాలి పడింది!
అంతే...
ఆ కోమల విద్యుద్ఘాతంలో
వలపుల అలజడి మొదలయింది!
చెరగని చిరునగవుల పూల కారు
జీవితపు తోటలో పరిమళించింది!
తరగని తలపుల వెన్నెల పొట్టై
గుండె గూటిలో గొంతు విప్పింది!
నీ మెత్తని నవ్వులే దారాలుగా
నా గుండె గాలిపటం
ఎల్లలెరుగని ప్రేమలోకపు సీమలలోకి
ఎగిరిపోయింది హుషారుగా!
నా ఎడద ప్రమిదలో
వెలిగిందొక వలపు దివ్వె
నీ కన్నుల్లోని ఆ మెరుపుతో!
నిన్నటి వరకు నే నొక వెదురును
నేడొక నవమోహన వేణువును!
నీతో పంచుకున్న బ్రతుకు
అరగడియైనా సరే—
అదొక అమరమైన ప్రణయ కావ్యం!
అమాత్రం చాలు ఈ జీవితానికి
అనురాగ తారకగా వెలుగొందడానికి!

కావూరు పాపయ్యశాస్త్రి




వీటన్నిటి కన్నా పెద్ద ఆపద ఇంకో రూపంలో వచ్చింది. ఆ వచ్చిన రూపం ఆరడుగులుంది. పద్మనయనమ్ములు కావు. జేగురు రంగు కళ్ళు. ఎగుభుజమ్ములు లేవు కాని, నల్లనివాడు మాత్రం ఔను. సుబ్బారావు అలసిసొలసి ఇంటికొచ్చేసరికి ఆ వ్యక్తి సోఫాలో కూర్చొని విలాసంగా సిగరెట్టు కాలుస్తూ పొగ రింగులు వదులుతున్నాడు. గురువు చాలా దీక్షగా ఏదో చదువుకుంటున్నాడు, కిటికీ దగ్గరగా ఉన్న ఇంకో కుర్చీలో కూర్చుని.

"ఇతనే సుబ్బారావు."

"ఓ...నువ్వేనా సుబ్బారావు?" సోఫాలోంచి లేచి అతణ్ణి నఖశిఖపర్యంతం కలయచూస్తూ అన్నాడు.

"ఔనండి...మీరు...?"

"నేను..." జేబులోంచి కార్డు తీసి ఇంగ్లీషు సినిమాల్లోలాగ సుబ్బారావు కంటి ముందు ఆడించాడు.

"సి. బి. ఐ. ఇన్‌స్పెక్టర్. పేరు మిస్టర్ బి. అప్పారావు. నంబరు 3456103. విజయవాడ నుంచి ఈమధ్యనే బదిలీ అయి వచ్చారు." కిటికీ లోంచి బయటికి చూస్తూ చెప్పాడు గురువు.

"అరె! నేను మీకు తెలుసన్న మాట. ఇందాకటి నుంచి చెప్పలేదేం? కానీ, మనం ఇంతకు ముందు కలుసుకున్నట్టు నాకు గుర్తు లేదే!"

"అతను అపర షెర్లాక్ హోమ్సులెండి."

"షేర్...షేర్...అదెవరు?"

"సెబాస్!"

"ఓకే. గమ్మత్తులు చాలు గానీ నీ సంగతి తరువాత చూస్తాను...సుబ్బారావూ!" గర్జించాడు అప్పారావు. "ఇది నువ్విచ్చిన ఎడ్వర్టయిజ్‌మెంట్టేనా?" పేపరు కటింగ్స్ అతని ముఖంకేసి తోస్తూ అడిగాడు.

"ఔనండి."

సిగరెట్టు గాఢంగా చివరి దమ్ము పీల్చి, కార్పెట్ మీద పడేసి బూటు కాలితో మట్టేశాడు. సుబ్బారావు మనసు చివుక్కుమంది.

"ఊఁ... ఇప్పుడు చెప్పు. నువ్వే దేశపు గూఢచారివి?" పాతకాలపు డిటెక్టివ్‌లాగ సుబ్బారావు కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు.

"వ్వాట్!?" నడినెత్తిన పిడుగు పడినట్టు అదిరిపడ్డాడు సుబ్బారావు. "మ్మ...మ్మ" నోరు చప్పరించాడు గురువు.

"ఊఁ... చెప్పు. ఎన్నాళ్ళ నుంచి సాగుతోంది నీ వ్యవహారం? నువ్వే లీడరువా, లేక నీపైన ఇంకెవరైనా ఉన్నారా? మిగతా ముఠా సభ్యులెవరు? ఈ ఎడ్వర్టైజ్‌మెంట్‌లోని 'కోడ్' ఏమిటి? మర్యాదగా చెప్పేయ్." మీది మీదికి వస్తూ ప్రశ్నల వర్షం గుప్పించాడు. "నువ్వు అమ్మాయిల హాస్టళ్ళు చుట్టూ తిరగడం చూస్తుంటే నీ ముఠాలో స్త్రీ సభ్యులెక్కువమంది ఉన్నట్టున్నారు-హ్హహ్హహ్హ..." అతని వికటాట్టహాసానికి కిటికీ అద్దాలు పగిలాయి.

సుబ్బారావుకి కాళ్ళు దడదడలాడాయి. ఒళ్ళంతా చెమటలు పట్టాయి. దీనంగా గురువుకేసి చూశాడు.

"ఊఁ... చెప్పు!"

సుబ్బారావుకి గదంతా గుండ్రంగా తిరగడం మొదలు పెట్టింది. ముందు స్లో మోషన్‌లో మొదలయి అంతకంతకి రాకేష్ శర్మ భూప్రదక్షిణం చేసిన ఉపగ్రహం లాగ యమ స్పీడుగా తిరిగింది. తరువాత అంతా చీకటి. తిరిగి స్పృహ వచ్చేసరికి సోఫాలో పడుకొని ఉన్నాడు. గురువు తడిగుడ్డతో ముఖం తుడుస్తున్నాడు.

"గురూ!" నీరసంగా వచ్చింది మాట. "భయంకరమైన పీడ కల." మెల్లిగా లేచి యాధాలాపంగా పక్కకి తిరిగి చూశాడు. కిటికీలోంచి అంతవరకూ అసహనంతో బయటికి చూస్తున్న అప్పారావు ఇటు తిరిగాడు. ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.

సుబ్బారావు కెవ్వుమని కేకేసి మళ్ళీ సోఫాలో పడిపోయాడు.

"మరీ బెదరకొట్టేశారండి కుర్రాణ్ణి పట్టుకొని. ముక్కుపచ్చలారని ఇతనేమిటి 'స్పై' ఏమిటి?"

"మిస్టర్! ఇది నీకు ఏడోసారి చెప్పడం మధ్యలో కలగచేసుకోవద్దని. ఇంకోసారి నోటితో చెప్పను. ముక్కుపచ్చలార లేదేం, పాపం! మేం పట్టుకొనే కొన్ని కేసులు చూస్తే, వాళ్ళింకా కళ్ళు తెరవని పాపాయి లంటావు!"

ఇంతలో సుబ్బారావు కళ్ళు తెరిచాడు.

"ఊఁ... చెప్పు!" అతని చెవిలో అరిచాడు. అతని ముఖంమీద ముఖం పెట్టి భయంకరంగా చూస్తూ "నేను ఇంటరాగేట్ చేయడం మొదలెట్టానంటే నిజమైన మూగవాళ్ళకి కూడా మాటొచ్చేస్తుంది."

సుబ్బారావు మొదటి నుంచీ తన ప్రేమ కథ చెప్పాడు. బస్సులో రుమాలు దొరకడం, దాని ఓనరుని కనుక్కోడానికి తాను చేసిన ప్రయత్నాలు వగైరా వగైరా అన్నీ చెప్పాడు. అప్పారావు నిజమయిన పోలీసు ఫక్కీలో అతణ్ణి వేసిన ప్రశ్నలే వేసి, విన్న సమాధానాలే మళ్ళీ విన్నాడు. ఒక పెద్ద అంతర్జాతీయ గూఢచారి ముఠాని భేదించినందుకు వస్తుందనుకున్న రాష్ట్రపతి బంగారు పతకం మాయం అయిపోయింది. డబుల్ ప్రమోషన్లు కళ్ళముందే కరిగిపోయాయి. అసలే నేరేడుపండు రంగులో ఉన్న ముఖం నిరుత్సాహాన్ని భరించలేక జిడ్డు కారడం మొదలు పెట్టింది.

"ఊఁ...హుఁ..." తల పంకించాడు మెల్లిగా.

"ఔనండి."

"ఊఁ...హుఁ..."

"నిజంగానే నండి."

"ఊఁ...హుఁ..., ఊఁ...హుఁ..., ఊఁ...హుఁ..."

"ఒట్టండి."

ఇలా కొంచెం సేపు వింత సంభాషణ జరిగింది.

'హుం!' హఠాత్తుగా టాపిక్ మార్చే సేసరికి సుబ్బారావు కంగారుపడిపోయాడు.

అప్పారావు మళ్ళీ హుంకరించాడు.

"ఊఁ...అయితే అబ్బాయ్..." సిగరెట్టు తీసి వెలిగించి గట్టిగా దమ్ము పీల్చాడు.

"మీవాళ్ళెవరయినా పోలీసు డిపార్టుమెంట్లోగానీ, మా డిపార్టుమెంట్లో గాని ఉన్నారా?"

"లేరండి." గాబరాగా తల ఆడించాడు.

"పార్లమెంటు మెంబరు గానీ, ఎమ్.ఎల్.ఎ.?"

"అబ్బే, లేరండి." నగర్వంగా తల తాటించాడు.

"నెమ్మదిగా! మెడ పట్టేయగలదు జాగ్రత్త." గురువు.

"పోనీ, ఉన్నత ప్రభుత్వోద్యోగులు?"

కనురెప్పలు టపటప లాడించాడు "అమ్మా!"

"ఏ డిపార్టుమెంటు?"

"ఏంటండి?"

"అదే, మీ అమ్మగారు గవర్నమెంటులో..."

"అబ్బే కాదండి, నా మెడ నెప్పెట్టి 'అమ్మా' అన్నాను."

"అంతే కదా!"

"అంతేనండి."

"మీ నాన్న బాగా ఉన్నవాడా?"

"ఫరవాలేదండి."

"మీ నాన్నకి ఎమ్.పి.ల్లో గాని, ఎమ్.ఎల్.ఎ.ల్లో గానీ, ప్రభుత్వాధికారుల్లో గాని పలుకుబడి బాగా ఉందా?"

"లేదండి."

"ఊఁ..." అంతవరకూ సీరియస్‌గా ఉన్న అతని ముఖం నల్లకలువలా వికసించింది. "అయితే, ఓ వెయ్యి ఇలా లాగించు!"

"వెయ్యి? వెయ్యి ఏంటండి?"

"రూపాయలోయ్, డాలర్లంటే మరీ మంచిది."

"ఎందుకండి?"

"దేశ భద్రతా రక్షణ చట్టంకింద నిన్ను అరెస్టు చేయనందుకు..." పళ్ళికిలించాడు.

"ఆఁ...?"

"ఆఁ...!"

"ఇలా చూడండి, మిస్టర్ అప్పారావ్."

"ఓ! మీ రిస్తారా? రానీయండి."

"మీకు '... ...'గారు తెలుసా?"

"ఆయన్ని తెలియని వా రెవరు?"

"మరి '... ...' గారు?"

"ఇది మరీ బాగుందండి. నా కామాత్రం 'హు ఈజ్ హు' తెలియ దనుకున్నారా?"

" '... ... ... ...' గారో?"

తెలుసన్నట్టు తల కదిలించాడు.

" '........................' గారో?"

ఇంకా జోరుగా తల ఆడింది.

"గుడ్! మీకు చాలా పెద్ద పెద్దవాళ్ళు తెలుసే... అన్నట్టు సుబ్బారావ్ డియర్, నువ్వింకా అలాగే కూర్చున్నావేంటి? మనం 'సియమ్' ఇంట్లో పార్టీకి వెళ్ళాలి కదా! తెములు మరి."

"సి... సి. ఎమ్. ఇంట్లో పార్టీకా...?" నేరేడు పండు ఇంకా నల్లపడ్డం సాధ్యం అని నిరూపించాడు అప్పారావు.

గురువు మౌనంగా జేబులోంచి ఆహ్వానపత్రం తీసి అప్పారావు కళ్ళముం దాడించాడు.

"మరి...మీరు...ఇందాకా..."

"ఆఁ...వాళ్ళు నాకు వరసగా తండ్రి, పినతండ్రి, మేనమావ, పెత్తండ్రి అవుతారు."

అప్పారావు నోట్లోంచి సిగరెట్టు జారిపోయింది. దాన్ని కాలరాయడం ఈసారి సుబ్బారావు వంతయింది.

"సార్...ఈ పెన్ను చూడండి...పార్కర్... గోల్డ్ నిబ్...ఉంచండి."

"నా దగ్గర పార్కర్, క్రాస్, షేఫర్ పెన్నులు ఉన్నాయి."

"పోనీ ఈ రిస్టువాచీ...'సిటిజన్'?"

చేతికున్న రోలెక్స్ వాచీ చూపించాడు గురువు.

"రాయల్ రిసర్వ్—విస్కీ ఫుల్ బాటిల్స్ రెండు పంపమంటా రేవిఁటి?"

"మా గురువు మద్యపాన నిషేధ సంఘానికి అధ్యక్షుడు."

"సార్!" గురువు కాళ్ళమీద పడ్డాడు అప్పారావు. "పిల్లలున్న వాణ్ణి. కనికరించాలి."

గురువు మౌనంగా అప్పారావు కేసి చూశాడు.

"సార్! బుద్ధి గడ్డితిని...ఇంకెప్పుడూ ఇలాటి పని చేయను. ఈ ఊళ్ళో చేసిన మొదటి తప్పుగా..."

"సరే, లే! ఇంకెప్పుడయినా నీ బుద్ధికి గడ్డి మేయించడానికి ప్రయత్నించేవో..."

"అమ్మమ్మ...ఎంత మాట..." చకచక కార్పెట్ మీద పడి ఉన్న సిగరెట్టు పీకలన్నీ ఏరి, వాటిని వెయ్యడానికి ఏష్ట్రే లాటి దేమీ గదిలో కనపడక, పేంట్ జేబులో వేసుకొని బయటికి పరుగుతీశాడు అప్పారావు.

'అమ్మయ్య!' నిట్టూర్చాడు సుబ్బారావు. 'సరేగానీ, గురూ! మరి క్లియర్ చెయ్యి."


"అతని బూట్లు చూడగానే అతను పోలీసు డిపార్టుమెంటో, అలాటిదే మరో డిపార్టుమెంటు నుంచో అని గ్రహించాను. ఇకపోతే, ఆ టీవి, ఆ దర్పం చూడగానే పోల్చవచ్చు. ఈ వేసవికాలం ఎండలకి విజయవాడ/గుంటూరుల్లోనే ముఖం అలా కపుఁలుతుంది."

"మరి పేరు, బాడ్జీ నంబరు..."

"ఓ...అదా...ఒక పోలీసు అధికారి జేబులోంచి ఏఁవన్నా కొట్టేసి, అతనికి తెలియకుండా మళ్ళీ అతని జేబులో పెట్టేయడం ఎంత థ్రిల్లింగ్‌గా ఉంటుందో తెలుసా?"

** ** **

"చోర్!...చోర్!...బచావ్!!" అన్న కేకతో ధ్యానముద్రలోంచి మేల్కొన్నాడు, పబ్లిక్ గార్డెన్ లాన్‌లో



స్తంభానికి జారబడి కూర్చుని ఉన్న సుబ్బారావు. ఒక నాలుగేళ్ళ గులాబిబాల రెండు చేతుల్తో చెవులు మూసుకొని అరుస్తోంది. ఆ కూన తన్ని చూసే అరుస్తోందని సుబ్బారావు గ్రహించి నివ్వెరపోయాడు. చుట్టు పక్కలవాళ్ళు చేరి తన భరతం పట్టకముందే అక్కడి నుంచి పారిపోదాం అనుకున్నాడు. ఇంతలో అతని పాలిటి దేవతలాగ ఒకావిడ అక్కడికి వచ్చి పాపని ఎత్తుకొని 'చుప్!' అని సుబ్బారావుతో "ఏమీ అనుకోకు నాయనా! టీ. వి.లో సినిమాలు చూసి ఇలా తయారయింది" అంది.

"మరి మన కర్చీఫ్ కాజేసినవాడు దొంగ కాదా?" అరిచింది చిన్నారి.

"ష్!..." అని అతని చేతిలో ఉన్న రుమాల్ని చూసి "సరిగ్గా అటువంటి కర్చీఫే! ఔను అదే కలరు, అదే డిజయిను. 'ఎ. ఎల్.' అని కుట్టి ఉంటుంది. ఓ నెల్లాళ్ళయింది, బస్సులో వెళ్తూంటే పోయి..."

దబ్బున చప్పుడయితే తలెత్తి చూసింది. సుబ్బారావు నేలమీద పడి ఉన్నాడు.

సుబ్బారావు కళ్ళు తెరిచేసరికి పదిమందీ చుట్టూ మూగి ఒకళ్ళమీంచి ఒకళ్ళు వంగి అతనికేసి చూస్తున్నారు. ఇందాకటి స్త్రీ అతని ముఖంమీద నీళ్ళు చిలకరిస్తోంది. పాప అతనికేసి అనుమానంగా చూస్తూ ఒక పక్క నుంచొని ఉంది. "సిల్కు రుమాల్ని చూసి ఎన్ని కలలు కన్నాడు! ఎన్నెన్ని కష్టాలు భరించాడు! అతనంత త్వరగా కోలుకోవడంతో చుట్టూ మూగినవాళ్ళు నిరుత్సాహంగా వెళ్ళిపోయారు.

"ఫరవాలేదు. లే బాబూ. మాపాప చిన్నతనంకొద్దీ దొంగంటే..."

"అయితే ఈ రుమాలు మీదా?"

"ఆఁ?...ఓ...అదా? నా దంటే స్వయంగా నాది కాదు."

ఛెంగున లేచి కూర్చున్నాడు. "ఎవరిది? ఎవరిది? ఎవరిది?"

"మా అనంతలక్ష్మిది. అనంతలక్ష్మి అంటే మా అక్కయ్య కూతురు. దీన్ని మా ఇంట్లో మర్చిపోయింది. మర్నాడు వాళ్ళింటికి నేను వెళ్ళినప్పుడు 'ఇదిగోనే నీ కర్చీఫ్' అని బాగ్‌లో చూస్తే లేదు. బస్‌లో పడిపోయి ఉండాలి."

"దయచేసి ఆవిడ అడ్రస్ చెబుతారా?" చెంప పగుల్తుందేమోనని రెండు చెంపలూ అరచేతుల్తో మూసుకుంటూ అడిగాడు.

"ఎందుకు?"

"దీన్ని ఆమె కివ్వడానికి."

"నా కియ్యి. నే నిస్తాను. అయినా, ఆమె నెల్లాళ్ళ నుంచి ఊళ్ళో లేదు. వేసంగి సెలవులు కదా."

"ఈ రుమాలు దొరికినప్పటి నుంచి దీన్ని సొంతదారు కిద్దామని చాలా ప్రయత్నం చేశాను. నేనే స్వయంగా ఇద్దామని..."

"చాలా ప్రయత్నం అంటే?"

రుమాలు దొరికినప్పటినుంచి అప్పటి దాకా తను చేసిన ప్రయత్నం అంతా చెప్పాడు. అదంతా విని ఆవిడ ముఖం ప్రసన్నం అయింది. అతని కేసి జాలిగా చూసింది.

"సరే, ఇదిగో అడ్రస్..." కాగితంమీద రాసి ఇచ్చింది. "ఇంకా నాలుగయిదు రోజుల దాకా రాదు మరి."

"చాలా చాలా థాంక్సండి."

"ఇదిగో బాబూ!" వెళుతున్న అతణ్ణి పిలిచింది. "గుడ్‌లక్!"

సుబ్బారావు సిగ్గుల మొలక అయ్యాడు.

** ** **

"డాడీ!" గోముగా పిలిచింది.

"ఏంటి తల్లీ?"

"నా కా అబ్బాయి నచ్చలేదు డాడీ."

"ఏఁవమ్మా? మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులు ఉన్నవాడు. ఏఁవీ-ఎందుకు నచ్చలేదు?"

"ఒహ్హో. డాడీ! అవన్నీ పక్కన పెట్టండి. నా కలాటివాళ్ళు నచ్చరు. యూనో...ఆరడుగుల పొడుగు, కండలు తిరిగిన ఒళ్ళు—బోల్డు సెల్ఫ్ కాన్ఫిడెన్స్- అన్నీ తనకే తెలుసును, ఎవరూ ఏం చెప్పక్కర లేదనుకొనేవాళ్ళు అటువంటి వాళ్ళు. ఉత్త 'స్నాబ్స్' డాడీ. ఐ హేట్ సచ్ పెర్సన్స్!"

"ఆఁ...!?"

"ఔను డాడీ! మగాడంటే నాజూగ్గా ఉండాలి. మరీ అధికారం చెలాయించేలా ఉండకూడదు...ఫర్గెట్‌ఫుల్...అదిగో అతణ్ణి చూడండి..." కిటికీలోంచి బయటికి చూపిస్తూ అంది. "అలా ఉండాలి!"

రోడ్డుకి అవతలవైపున ఎలక్ట్రిక్ స్తంభానికి ఆనుకొని ఒక నవయువకుడు నులుచొని ఉన్నాడు. అతని ఒళ్ళంతా మెలికలు తిరిగిపోతోంది. ఒకసారి ఈ కాలుమీదా, ఒకసారి ఆ కాలుమీదా శరీర భారాన్ని ఆనించి నుంచుంటున్నాడు. మాటి మాటికీ జేబు తడుంపుకుంటున్నాడు. అతి విలువైన వస్తువేదో అందులో ఉన్నట్టు.

"ఒహ్హో...హ్హో! అయితే, ఆ కుర్రాడు నీకు నచ్చాడన్న మాట. వెళ్ళి మాట్లాడి రమ్మంటావేఁవిటి...హ్హ...హ్హ...!"

"పొండి, డాడీ! మీ కంతా వేళాకోళఁవేను." ఆమె కళ్ళు మాత్రం ఇంకా కిటికీలోంచే చూస్తున్నాయి. ఆ యువకుడు తమ ఇంటికేసే చూస్తూండడం గమనించింది. చివరికి ధైర్యం చేసి అతను కదిలాడు. కానీ, మూడడుగులు ముందుకొస్తే, రెండడుగులు వెనక్కి వెళుతున్నాడు

"ఓకే, డాడీ! 'జిమ్మీ'ని అలా షికారు తీసుకెళ్ళి వస్తాను."

"హ...హ్హ...హ్హ." డాడీ ఇంకా నవ్వుతూనే ఉన్నారు.

** ** **

బొచ్చుకుక్కని గొలుసుతో నడిపించుకుంటూ బయటికి వచ్చిన అనంతలక్ష్మిని చూసిన సుబ్బారావుకి నవనాడులూ స్తంభించిపోయాయి. మనిషి బిగుసుకుపోయాడు. శ్వాస ఆగిపోయింది. గుండె కొట్టుకోవడం మానేసింది. మెల్లిగా తేరుకున్నాడు. బూట్లని పేంటు వెనుక భాగాన మడంపల దగ్గర తుడుచుకున్నాడు- చేతులు ఏం చేయాలో తెలియక జుట్టు సవరించుకున్నాయి- కాలరు సర్దుకున్నాయి. ఆమె ఓరకంటితో అతని అవస్థ చూస్తూ, వస్తున్న నవ్వుని పెదిమలు బిగపెట్టి ఆపుకుంటూ, అతని ముందునించి వెళ్ళిపోతోంది. జిమ్మీ అతని కాళ్ళ దగ్గర ఆగి మూసి వాసన చూడ్డం మొదలుపెట్టింది.

"న...నా...త..."

"ఏయ్, జిమ్మీ!...ఫరవాలేదు...కరవదు."

"పా...పా..."

"ఆఁ...?"

"సా...సా..."

"ఇదేవఁన్నా 'సంగీత సాధనా?" కిసుక్కున్న నవ్వుతూ అడిగింది.

"ఔను...కాదు—కాదు..."

"మరి 'స...నా...పా...పా...సా' ఏఁవిటి?"

"పా...పేరు..."

"ఊఁ...? నాకేం అర్థం అవడంలేదు." ఎంత బాగున్నాడు కుర్రాడు. కానీ, ఏం లాభం, పాపం నత్తి కాబోలు!

"సారీ... నా పేరు...సుబ్బారావు."

"ఓహో...అదా...మీ...పేరు...సు...బ్బా...రా...వా?" అది రోడ్డని కూడా మర్చిపోయి గలగల నవ్వుల మధ్య అడిగింది. "అదే...నీ...పేరు...సుబ్బారావా...?"

ఔనన్నట్టు తలాడించాడు. నోరు విప్పితే ఇంకేం శబ్దా లొస్తాయోనని.

"ఐసీ...అమ్మ..." పొట్ట చేత్తో పట్టుకుంటూ నవ్వింది. అంతలోనే సీరియస్ అయిపోయింది. "అయితే?"

"ఆఁ...? అబ్బే, ఇంకేం లేదు. నా పేరు సుబ్బారా వంతే." చేతులు కట్టుకొని, విప్పుకొని స్తంభానికానించీ, తీసేసి నానా అవస్థా పడిపోతున్నాడు.

"అవనీ, కానీ, నా పేరు చెప్పను!"

"నాకు తెలుసు—అనంతలక్ష్మి!"

'నీ కెలా తెలుసు?' అన్నాయి ఆమె కనుబొమలు.

"ఈ వీథిలో అందరికీ తెలుసు."

"అబ్బో అమాయకు డనుకున్నానే."

"కుక్క చాలా ముద్దుగా ఉంది."

"బొచ్చుకుక్క బాగుండ కేం చేస్తుంది? ఈ వేషాలేం కుదరవు. నేను ముళ్ళపూడి పుస్తకాలు చాలా చదివాను." ముఖం అటు తిప్పుకొని నవ్వుకుంది.

"అబ్బే అది కాదు... మీ జేబురుమాలు మీ కిద్దాఁవని..." జేబులోంచి తీసి ఇచ్చాడు.

"అది నాది కాదే!" ముందుకి బయలుదేరింది.

తన చెవుల్ని నమ్మలేక సుబ్బారావు చేతికేసి చూసుకున్నాడు. అది అతని రుమాలు!

"ఆగండాగండి...అది కాదు...ఇది."



## రాజ్-స్మితల పోట్లాట

చాలా కాలంగా రాజ్‌బబ్బర్. స్మితాపాటిల్ 'దాదాపు' భార్యా భర్తల్లా ఉంటూ వచ్చారు. ఇటీవల తరుచూ వా ళ్ళిద్దరూ గిల్లికజ్జాలు పెట్టుకుంటున్నారట. స్మిత ప్రవర్తన రాజ్‌బబ్బర్‌కి తిక్క పుట్టిస్తోందట. ఏ అమ్మాయితో మాట్లాడినా రాజ్‌వంక అనుమానంగా చూడటమే కాక, అసందర్భపు ప్రశ్నలు కూడా వేస్తోందట. స్మిత వరస చూసిన రాజ్‌బబ్బర్ ఆమెతో తెగతెంపులు చేసుకోవా లనుకుంటున్నాడట.

—రావ్

"అరె! నిజంగానే ఇది నాదేనే. నీ దగ్గరి కెలా వచ్చింది?"

"అబ్బే, అదో పెద్ద కథ. వింటారా?"

"టూకీగా చెప్తే."

"బస్సులో దొరికింది."

"ఇది నాదని నీ కెలా తెలిసింది?"

"అబ్బో, అది ఇంకా పెద్ద కథ."

"చెప్పు."

ఆమె పక్కనే నడుస్తూ, ప్రపంచాధిపత్యం వహించిన అనుభూతి పొందుతూ సుబ్బారావు తన కథ చెప్పాడు.

"...అలా మీ రుమాల్ని చూసి మిమ్మల్ని...మి మ్మల్ని..."

"ప్రేమించానంటావు! అంతేనా?"

"... ...!?"

"ఇదిగో చూడు మిస్టర్ సుబ్బారావు. నీ కథలకి నేనేం మోసపోను. ఇంకోసా రీ వీధిలో కనిపించా వంటే..." గిరుక్కున వెనక్కి తిరిగి ఇంట్లోకి వెళ్ళి పోయింది. ఆ విసురుకి జారి పడిపోయిన ఆమె చెంపపిన్నుని వంగి తీసుకున్నాడు సుబ్బారావు.

** ** **

'ఇంటి ముందు అంబులెన్సు ఆగిం దేమిటి చెప్మా' అనుకుంటూ బయటికి వచ్చింది అనంత లక్ష్మి.

"హల్లో!"

"నువ్వా!? నిన్న చెప్పానా...?"

"మీ చెంప పిన్ను..." చాలా ఒద్దికగా అందించా డు.

"ఓ... థాంక్స్."

"నేను...నేను..."

"ఆc... నువ్వు?"

"మీరు లేకుండా బతకలేను."

"ఇన్నాళ్ళూ బతకలేదూ?"

"అంటే, ఇకనుంచీ."

"మా డాడీతో చెప్పానంటే ఒళ్ళు హూనం అవు తుంది."

"పిలవండి. నేను తయారయ్యే వచ్చాను." అంబులెన్సుని చూపించాడు.

అనంతలక్ష్మి ముగ్ధమనోహరంగా నవ్వింది. పక పకా, సెలయేటి గలగలలా నవ్వింది. అలా నవ్వుతూనే ఇంటి గుమ్మం ముందు దాకా వెళ్ళి వెనక్కి తిరిగి "ఇది చాలదు!" అనేసి లోపలికి వెళ్ళిపోయింది. జిమ్మీ కుంయ్ కుంయ్ లాడుతూ సుబ్బారావు కాళ్ళకి రుద్దుకొని దురద తీర్చుకుం టోంది.

** ** **

"మై డియర్ సుబ్రావ్!"

"గురూ!" సుబ్బారావు గురువుని కౌగలించుకు న్నాడు.

"ఇన్నాళ్ళు కేంపువేసి నన్నన్యాయం చేశావు కదా?"

"ఊc...ఎంతవర కొచ్చిందోయ్ నీ ఎఫైర్?"

సుబ్బారావు జరిగినదంతా చెప్పాడు.

"మళ్ళీ మొదటినుంచీ డైలాగ్సుతో సహా చెప్పు."

సుబ్బారావు మళ్ళీ మొదటి నుంచి డైలాగ్సుతో సహా చెప్పాడు.

"గురూ! నేను చేయగలిగినదంతా చేశాను. ఇక నీవే తప్ప ఇతఃపరంబెరుంగ. అన్యథా శరణం నాస్తి. నీట ముంచినా, పాల ముంచినా..."

"అలాగే. అంత సరదాగా ఉంటే పాలలోనే మునుగుదువు గాని..." న్యూస్ పేపరు అందు కుంటూ అన్నాడు. "అయితే రేపు ఆటో స్ట్రైక్ అన్న మాట..."



## మందు మర్చిపోలేని-జాకీ

**ఆస్కార్** వైల్డ్ చెప్పినట్లు ఒట్లు పెట్టుకునేది వాటిని తీసి గట్టుమీద పెట్టడానికే నంటాడు జాకీ షరాఫ్. 1985 డి సెంబర్ 31 అర్ధరాత్రి ఒక ఒట్టు పెట్టుకున్నాడు 'మందు కొట్టను. సిట్టింగు లు వెయ్యను' అని. ( సిట్టింగ్ అంటే నలుగురితో కలిసి మందుకొట్టడం.) అలా ఒట్టు పెట్టి నెల రోజులు గడవక ముందే బాటిల్‌తో కనిపిస్తున్నా డు. సెట్సుమీద కూడా మారిచి హేంగోవర్తో ఉంద గానే వస్తున్నాడట. ఆ వచ్చేది కూడా కాల్‌షీట్‌లో ఉన్న టయానికి చాలా ఆలస్యంగా హాజరౌతున్నా డట.

—రావ్

తన ప్రేమనీ, ఆటో సమ్మెనీ ఒకే పరిధిలో చూస్తున్న గురువుమీద కోపం వచ్చింది సుబ్బారా వుకి.

"గురూ...!"

"డోంట్ వర్రీ మై బోయ్! యు ఆర్ వెరీ లక్కీ. ఆ అమ్మాయి కూడా నువ్వంటే ఇష్టపడు తోందని నువ్వు గ్రహించలేదా? ఇక నా కొదిలేయ్. అతి త్వరలో నీ ప్రియురాలు నీ ఒళ్ళో ఉంటుంది. చూస్తూ ఉండు."

** ** **

"ఎవరు కావాలండీ?" సుబ్బారావు తలుపు తెరిచి వాకిట్లో నుంచొని ఉన్న అమ్మాయిని అడిగా డు.

"సుబ్బారావ్!"

"అనంతలక్ష్మి!! ఏcవిటీ అవతారం?"

'మంచినీళ్ళు' అని పెగచేసి, అతణ్ణి తోసు కుంటూ గదిలోకి వచ్చి సోఫాలో కూలబడింది. ఫ్రిజ్‌లోంచి బాటిల్ తీసి గ్లాసులో నీళ్ళు పోసి ఇచ్చాడు. గడగడా మూడు గ్లాసుల నీళ్ళు తాగింది.

"సుబ్బారావూ, ఒక విషయం చెప్పు. నువ్వు నిజంగా వారం రోజుల పాటు నా రుమాలు పట్టుకొని బస్సులో, బిజీ అవర్సులో తిరిగావా?"

"ఊc..."

"ఇంకో విషయం చెప్పు. నువ్వు నిజంగా అన్ని అడ్రస్సులూ వెతికి పట్టుకున్నావా?"

"నిజంగా."

"సుబ్బారావ్...సుబ్బారావ్...అదంతా నే నెవరో కూడా తెలియకుండానే...జస్ట్ నా రుమాలు చూసి..."

"ఒట్టు."

"ఆఖరు విషయం చెప్పు...నీకు నిజంగానే కుక్కపిల్లలంటే ఇష్టమా?"

"చాలా."

"అయితే, పెళ్ళయ్యాక కూడా నిన్ను నేను 'నువ్వు' అనే అంటాను."

సుబ్బారావుకి తెలివి వచ్చేసరికి అతని తల అనంతలక్ష్మి ఒళ్ళో ఉంది. అతని ముఖంమీద ఆమె నీళ్ళు చిలకరిస్తోంది.

"ఇదంతా కలేమో?"

"కాదు. అచ్చంగా నిజమే."

"ఇక్కడ గిల్లు." చేయి చాపాడు.

ఆ చేయి అందుకొని మతారంగా ముద్దు పెట్టుకుంది.

"ఇక్కడ గిల్లు." బుగ్గ చూపించాడు.

"యూ నాటీ...!" గట్టిగా బుగ్గ గిల్లింది. "ఇప్పు డు నమ్ముతావా?"

చెంగున లేచి ఫోను దగ్గర కెళ్ళాడు.

"ఇప్పు డెవరికి ఫోన్?"

"మా గురువు కీ శుభవార్త చెప్పాలి."

"గురువంటే? అతనికి పేరేం లేదా?"

"అతని పేరే అది—గురునాథం. అపర షెర్లా క్ హోమ్స్. కోడిగుడ్డుని చూసి..." వాలిక్కరుచు కున్నాడు.

"ఆc... కోడి గుడ్డుని చూసి...?"

"అబ్బే ఏం లేదులే."

"చెపుతావా, చెప్పవా?" బెదరించింది.

"అయితే, విను. తరువాత నన్నేం అనకూడదు మరి." అన్నట్టు తలూపింది—"జాగ్రత్తగా పరిశీ లించాలే గానీ కోడిగుడ్డుని చూసి పుంజు రంగూ, పెట్ట హైటూ చెప్పవచ్చు నంటాడు."

అనంతలక్ష్మి పకపక నవ్వుల మధ్య గురువుకి ఫోన్ చేశాడు.

"గురూ!!"

"కంగ్రాట్స్ మై డియర్ బోయ్."

"గురూ!! నీ కప్పుడే ఎలా తెలిసిపోయింది?"

"టట్...టట్... చాలా సింపుల్. అమ్మాయి పిన్నిగారితో నిన్న సాయంకాలం మాట్లాడాను. మేం ఇద్దరం అమ్మాయి డాడీతో మాట్లాడి పథకం వేశాం. మన పక్కింట్లో లక్కీగా పిన్నిగారి స్నే హితురాలుంది. వాళ్ళ అడ్రసిచ్చి అర్జంటుగా పిన్ని రమ్మంటోందని డాడీ చెప్పి అమ్మాయిని పంపించారు. ఈవేళ ఆటో స్ట్రైక్ కదా! మిట్టమధ్యా హ్నం ఎండలో బస్సులో ప్రయాణం-ఆ తరువాత అడ్రసు వెతికి పట్టుకోవడం- ఊహించుకో. ఎండ కన్నెరగని సుకుమారి ఎలా మాడిపోయి వాడిపోయిందో నువ్వు స్వయంగా చూసే ఉంటా వు. తీరా పిన్నిగారిని కలిస్తే ఆవిడ మంచినీళ్ళు కూడా ఇవ్వకుండా నువ్వు బస్సుల్లో తిరగడం, అన్ని అడ్రస్సులు వెతికి పట్టుకోవడం, 'అరే అన్నట్టు ఆ కుర్రాడు ఈ పక్కింట్లోనే ఉన్నాడ'ని అమ్మాయికి చెప్పడం జరిగింది. అమ్మాయి వెంటనే నీ దగ్గరికి పరిగెత్తింది. పిన్నిగారు నా కిప్పుడే ఫోన్ చేసి ఇదంతా చెప్పారు. నువ్వు కూడా ఫోన్ చేసి 'గురూ!' అని అరిచావంటే ఇంకేముంది? పండేసన్న మాట. కంగ్రాట్స్ ఎగైన్!"

"చాలా థాంక్స్."

"సరే కాని, అమ్మాయి కోసారి ఫోన్ ఇయ్యి."

అనంతలక్ష్మి ఫోన్ అందుకొంది.

"హల్లో—కంగ్రాట్స్."

"థాంక్ యూ వెరీ మచ్."

"అన్నట్టు, మై డియర్ యంగ్ లేడీ! నీ కుక్కపిల్లని మంచి 'వెట్' (పశువుల డాక్టర్)కి చూపించు."

"దానికి జబ్బు చేసినట్టు మీ కెలా తెలుసు?"

"సుబ్బారావు నిన్న సాయంత్రం తొడుక్కున్న పాంటు చివర్లు చూస్తే ఊడిపోయిన నీ కుక్క పిల్ల బొచ్చు కనిపిస్తుంది." ★